పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# గొంతు ఎండుతోంది...

త్రాగునీరు ఎల్లమిల్లిలో అతివృష్టి, నాయకంపల్లిలో అనావృష్టి తో ప్రజలు ఇక్కట్లు

ముందస్తు చర్యలు ఏవి?

ప్రత్యేక అధికారులు ఏం చేస్తున్నారు? ప్రజల నోట వినబడుతున్న మాటలు

అధికారుల పనితీరుపై మండిపడుతున్న ప్రజలు

త్రాగునీరు అందేది ఎప్పుడు ?

ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రజలు





**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్, 30**
గొంతు ఎండుతుంది మహా ప్రభో! అంటూ ఆతృతగా ఎదురుచూస్తున్న ఆదుకునే నాధుడు కాన రావడం లేదంటూ త్రాగునీరు అందక అన్నావృష్టి తో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మరోపక్క అధికారుల పర్యవేక్షణ కరువై అతివృష్టితో త్రాగునీరు వృధాగా పోయి కరుయ్యే పరిస్థితి కనబడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లో వెళితే గండేపల్లి మండలం నాయకపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా త్రాగు నీరు రావడం లేదంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్న సంఘటనలు దర్శనమిస్తున్నాయి. దాంతో ఇతర ప్రాంతాల నుండి త్రాగునీరు తెచ్చుకునే పనిలో ఇబ్బంది పడుతున్నామని పలువురు వాపోతున్నారు. అంతేకాకుండా పాడైపోయిన హ్యాండ్ ద్వారా నీరును సేకరించుకుండే పనిలో ఉన్నట్లు పలువురు మహిళలు తెలుపుతున్నారు. పక్క గ్రామమైన యల్లమల్లి గ్రామంలో అధికారుల పర్యవేక్షణ లోపంతో త్రాగు నీరు వృధాగా పోయి అతివృష్టితో త్రాగునీరు కరుబయ్యే పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీన గ్రామ పంచాయితీ పదవులకు సమయం ముగియడంతో అదే స్థానాలలో గ్రామ ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ పట్టించుకునే నాధుడు లేదంటూ ప్రజలు వాపోతున్నారు. నాయకంపల్లి గ్రామానికి తాగునీరు సుమారు ఐదు బోర్లు ఉన్నప్పటికీ మూడు బోర్లు రిపేరు నిమిత్తం ఆగడంతో త్రాగునీరు గ్రామంలో పూర్తిస్థాయిలో అందడం లేదని ప్రజలు వాపోతున్నారు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా అధికారులు ప్రణాళికలు రూపొందించకపోకపోవడం మే దీనికి ప్రధాన కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్ను, కుళాయి పన్ను ఇంటింటికి తిరిగి ముక్కు పిండి హోసూర్ చేస్తున్న అధికారులు సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. మొక్కుబడితే గ్రామ ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారా? ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేశారా? అన్న ప్రశ్నలు పలువురు నూట కనపడుతున్నాయి. పన్నులవసుల్లో చొరవ చూపించే అధికారులు సమస్యల పరిష్కారంలో ఎందుకు చొరవ చూపించడం లేదు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. త్రాగునీరు పూర్తిస్థాయిలో అందేది ఎప్పుడు అంటూ ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. అతివృష్టితో త్రాగునీరు సమస్య గ్రామంలోకి అడుగుపెడుతుందేమోనని పక్క గ్రామమైన ఎల్లమిల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో త్రాగునీరు వృధాగా పోతుందని వాపోతున్నారు. పక్క గ్రామంలో మన గ్రామంలో తలత్తకుండా ముందుకే త్రాగునీరు వృధాగా పోకుండా స్థానిక అధికారులు చొరవ తీసుకుని పర్యవేక్షణ నిర్వహించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని పరువు కోరుతున్నారు. నాయకంపల్లి గ్రామ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి వివరణ త్రాగునీరు ఇబ్బందులు వాస్తవం , నాకు ఇంకా చెక్ పవర్ రాలేదు గ్రామ కార్యదర్శి తెలియపరుస్తాను. వెంటనే త్రాగునీరు అందిస్తాం





## ఎస్సై అశోక్ జ్ఞాపకార్థం అంబేద్కర్ విగ్రహానికి రైలింగ్ ఏర్పాటు



**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్ 30:**
కొత్తపేట మండలం శ్రీనివాస్‌పేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రైలింగ్ ఏర్పాటు చేశారు.గతంలో ఆలమూరు ఎస్సైగా పనిచేసిన స్వర్గీయ మద్దాల అశోక్ జ్ఞాపకార్థం తమ స్వంత నిధులతో ఈ రైలింగ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కాంతారావు, కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం,మహిళా కానిస్టేబుల్స్ దుర్గ, శ్రావణి, సూర్యకుమారి,ఆలమూరు కానిస్టేబుల్ రాము, దీపక్ తదితరులు పాల్గొన్నారు.గురువారం స్థానిక నాయకులతో కలిసి రైలింగ్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అశోక్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానికులు కూడా పాల్గొని పోలీస్ సిబ్బంది సేవలను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో వెల్లివిరిసిన విద్యా కుసుమం



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30;**ఈ ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు సైతం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించడం విశేషం. ఆలమూరు డా. బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన చింతలూరు విద్యార్థిని వంగవరపు గాయత్రి గురువారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 592 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ చూపింది. మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల నుంచి పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులందరిలోనూ గాయత్రి ప్రథమ స్థానం సాధించడం విశేషం. రోజుకు 17 గంటలు కష్టపడి చదివి ఈ విజయం సాధించినట్లు గాయత్రి తెలిపింది. గాయత్రిని పలువురు అభినందించారు.

## తల్లి,కుమార్తె ఒకేసారి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణులయ్యారు

### తల్లి ఇంటర్, కుమార్తె టెన్త్ పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30;**తల్లి,కుమార్తెలు రాసిన పరీక్షా ఫలితాలు ఒకేరోజు విడుదల కావడం ఆ ఫలితాల్లో ఇరువురు ఉత్తీర్ణులై మంచి మార్కులు సాధించిన అరుదైన ఘటన ఆలమూరు మండలం పెదపళ్ళలో చోటు చేసుకుంది. పెదపళ్ళకు చెందిన సలాది సాత్విక ఆలమూరు బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదివి గురువారం విడుదలైన ఫలితాల్లో 543 మార్కులు సాధించింది. ఆమె తల్లి కుమారి ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసి గురువారం విడుదలైన ఫలితాల్లో 352 మార్కులు సాధించారు.టెన్త్ పూర్తికాగానే పెళ్లి కావడంతో చదువుకోవాలన్న ఆసక్తి అలాగే ఉండిపోవడం, భర్త ప్రసాద్ ప్రోత్సహించడంతో కుమారి ఓపెన్ ఇంటర్ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఇరువురి పరీక్షా ఫలితాలు ఒకే రోజు రావడం, తల్లీ, కుమార్తెలు ఇరువురూ ఒకేసారి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం ఆసక్తిగా మారింది. వారిరువురిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, మండల టిడిపి



అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, కూటమి నాయకులు అభినందించారు.

## మందపల్లిలో మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభించిన ఈ.వో సురేష్ బాబు




**కొత్తపేట, ఏప్రిల్ 30:** వేసవి తీవ్రత దృష్ట్యా భక్తులు, ప్రయాణికులకు ఉపశమనం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశామని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి అలాగే ఆలయానికి విచ్చేస్తున్న భక్తులును దృష్టిలో పెట్టుకుని మందపల్లి పెద్ద బ్రిడ్జి వద్ద, ఏనుగులమహాల్ చిన్న బ్రిడ్జి వద్ద చలివేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమానికి మందపల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యులు సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు ,దేవస్థానం మాజీ చైర్మన్ ధర్నాల రామకృష్ణ, మాజీ చైర్మన్ సలాది బాబ్జీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, నేరేడుమిల్లి మహాలక్ష్మి, గవర వీర వెంకట సత్యనారాయణ, దంగేటి నాగ భూషణం, చిలకమర్తి అనంత లక్ష్మి సావిత్రి, దేవపాటి వెంకటేశ్వరరావు, కోటిపల్లి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, గ్రామస్తులు హాజరయ్యారు.

## బాల మందిరం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో ఆటల పోటీలు

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30;**బాల మందిరం ఆధ్వర్యంలో సంధిపూడి ఎం పి పి స్కూల్ లో విద్యార్థులకు జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో ఐదవ రోజు గురువారం బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఆటలు శారీరక, మానసిక వికాసానికి దోహద పడతాయని బాల మందిరం కన్వీనర్ అంగర గోపాలకృష్ణాచార్యులు అన్నారు. బాలబాలికలకు ఏకాగ్రత, సమన్వయం,పరస్పర సహకారం, ఐక్యత,ఆనందం,క్రీడా స్ఫూర్తి కలిగించే ఫన్నీ ఇన్ డోర్ గేమ్స్ పోటీలను నిర్వహించారు. గన్నీబ్యాగ్- బెలూన్ కరెక్షన్స్ గేమ్స్,వార్ బాటిల్స్ కాన్సన్ ట్రేషన్ గేమ్, బెలూన్ గేమ్ వంటి ఆటలు పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు మే 5 న జరిగే ముగింపు సభలో బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఆటల పోటీలను అంగర లక్ష్మీ దుర్గా భవాని నిర్వహించారు. అనంతరం కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించారు. కంప్యూటర్ పై ప్రాధమిక అవగాహన కల్పించారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నేటి నుంచి ఇంటింటి జనగణన నమోదు ప్రారంభం

### కలెక్టర్ హరేంధిర ప్రసాద్


**కాకినాడ, పెన్ పవర్, ఏప్రిల్ 30:** జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మే 1 నుంచి 30 వరకు ఇంటింటి జనగణన నమోదు కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో 3717 హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు 658 సూపర్వైజర్లు, 3868 ఎన్యూమరేటర్లను నియమించినట్లు తెలిపారు.ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా జనగణన నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఇచ్చే వ్యక్తిగత సమాచారం పూర్తిగా సురక్షితంగా,గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. జనగణన వల్ల ప్రభుత్వ పథకాలు కోల్పోతారనే అపోహలను నివారించేందుకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ దెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇంటింటి జనగణన కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఇదే సందర్భంగా అమరావతి నుంచి రాష్ట్రస్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా జిల్లా కలెక్టర్ పాల్గొని, జనగణన నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను వివరించారు.ఈ సమావేశాల్లో డీఆర్వో డా.టి. తిప్పేనాయక్,ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, ఎన్.శ్రీధర్,అదనపు కమిషనర్ కేపీ సుధాకర్,జనగణన సూపరింటెండెంట్ ఎం.జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.





# రావులపాలెం ట్రాఫిక్‌కు చెక్ ఎప్పుడూ..?





## రోడ్డు విస్తరణ చేసినా ప్రజలకు ఉపశమనం శూన్యం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 30:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ సంక్లిష్టంగా మారుతున్నాయి. నేషనల్ హైవే--216 విస్తరణ పనుల పేరుతో రోడ్డుపక్కనున్న దుకాణాలు, నిర్మాణాలను తొలగించి రహదారిని వెడల్పు చేసినప్పటికీ, ప్రజలకు మాత్రం ఎలాంటి ఉపశమనం కలగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రత్యేకంగా రావులపాలెం బస్టాండ్ ఎదుట పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రోడ్డుపై అస్తవ్యస్తంగా నిలిపివేస్తున్న ఆటోలు, ప్రైవేట్ వాహనాలు, బస్సుల రద్దీతో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. పీక్ అవర్స్‌లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతుండగా, అత్యవసర సేవల వాహనాలు కూడా ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంటోంది.రోడ్డు వెడల్పు చేసిన ప్రాంతాన్నే ఆటో స్టాండ్‌లుగా మార్చేయడంతో సమస్య మరింత తీవ్రమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు బస్టాండ్‌కు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, పాదచారులు ప్రాణాలను పణంగా పెట్టి రహదారి దాటాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"రోడ్డు విస్తరణ వల్ల ట్రాఫిక్ తగ్గుతుందని భావించాం. కానీ ఇప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారింది. ట్రాఫిక్ నియంత్రణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు" అని పలువురు వాహనదారులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ పరిసరాల్లో ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఆటోలకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలని, ట్రాఫిక్ పోలీసులను నియమించి రద్దీని నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రావులపాలెం ట్రాఫిక్ సమస్య మరింత భయానక రూపం దాల్చే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి ఎస్ఎస్‌సి ఫలితాలే నిదర్శనం

### మండల విద్యాశాఖ అధికారి వరప్రసాద్, సత్యనారాయణ






**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 30**

గ్రామీణ విద్యా వ్యవస్థపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్రేయపురం మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన ఎస్ఎస్‌సి ఫలితాలు విద్యా రంగానికి కొత్త ఆశలను నింపాయి. పరిమిత వనరులు, ఉపాధ్యాయుల కొరత, సాంకేతిక సదుపాయాల లేమి వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటూనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని ప్రతిభను కనబరచడం విశేషం.మార్చి 2026లో నిర్వహించిన ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో ఆత్రేయపురం మండలం మొత్తం 97.3 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విద్యా వర్గాలను ఆనందానికి గురిచేసింది. మొత్తం 609 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 593 మంది ఉత్తీర్ణులయ్యారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం ఈ ఫలితాలకు ప్రత్యేకతను తీసుకొచ్చింది.మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాల, ఆత్రేయపురంకు చెందిన విద్యార్థిని కాయల శైలు 584 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించడం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను మరింత పెంచింది. అదే విధంగా ర్యాలి, మెర్లపాలెం పాఠశాలల విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకోవడం గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయనే విషయాన్ని స్పష్టం చేస్తోంది.

ఈ విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి కీలక పాత్ర పోషించింది. విద్యార్థుల వ్యక్తిగత బలహీనతలను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం, పరీక్షలపై మానసిక ధైర్యాన్ని పెంపొందించడం, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం కొనసాగించడం వంటి చర్యలు మంచి ఫలితాలను తీసుకువచ్చాయి. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ముఖ్య కారణమని అధికారులు పేర్కొన్నారు.అయితే ఈ ఫలితాలు కేవలం ఉత్తీర్ణత శాతానికి మాత్రమే పరిమితం కావు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో ఉన్న అపోహలను చెరిపేసే దిశగా ఇవి కీలక అడుగుగా మారాయి. సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల నిబద్ధత ఉంటే ప్రభుత్వ విద్యాసంస్థలు కూడా ఉత్తమ ఫలితాలు సాధించగలవని ఈ ఫలితాలు నిరూపించాయి.మండల ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులను అభినందించడమే కాకుండా భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేలా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యావేత్తలుఅభిప్రాయపడుతున్నారు. గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో ర్యాలి జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల విజయభేరి





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 30:**ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్‌సి 2026 ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. గురువారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో పాఠశాలకు చెందిన 87 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 85 మంది ఉత్తీర్ణులై ఉత్తమ ఫలితాలు సాధించారు.

విద్యార్థిని డి. మేఘన 583 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించగా, కే. పవన్ చైతన్య మరియు టి. సత్యవేణి ఇద్దరూ 581 మార్కులతో మండల తృతీయ స్థానం దక్కించుకున్నారు. సిహెచ్. నవ్యశ్రీ 580 మార్కులతో మండల నాలుగో స్థానం సాధించింది. అదనంగా 31 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల ప్రతిభను ప్రతిబింబిస్తోంది.ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సూరిబాబు, ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్. దుర్గారావు, ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు అభినందించారు.





## పదవ తరగతి పరీక్షల్లో 82.62 శాతం ఉత్తీర్ణత







**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 30:** పదవ తరగతి పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జగ్గంపేట మండల విద్యార్థులు 82.62 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జగ్గంపేట ఎంఈఓలు ఆర్. స్వామి, ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. జగ్గంపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 806 మంది పరీక్ష రాయగా 566 మంది ఉత్తీర్ణత సాధించారని, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు 462 మంది పరీక్ష రాయగా 439 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మండల ప్రథమ స్థానం కాండ్రేగుల జడ్పీ పి హెచ్ ఎస్ స్కూల్ విద్యార్థి ద్వారపూడి సన్యాసిరాజు 584 మార్కులు, ద్వితీయ స్థానం రామవరం జడ్పీ పిహెచ్ఎస్ స్కూల్ మండపాక లక్ష్మీ నాగశ్రీజ 580 మార్కులు, హృదయ స్థానం కాట్రావులపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి ఓరుగంటి కృష్ణార్జున 578 మార్కులు సాధించారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి సవితాల స్నేహ సాత్విక 592, భాష్యం స్కూల్ విద్యార్థి ఒబిణ్ణి మౌనిక సత్య శ్రీ 592 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన శ్రీ అమృత స్కూల్



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 30:** 10వ తరగతి ఫలితాలలో జగ్గంపేట శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం అధినేతలు మాట్లాడుతూ 10వ తరగతి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మా విద్యార్థి పి.రిషి 561 మార్కులు సాధించడం మా సంస్థ విద్యార్థులు కోసం ఎంత కష్టపడుతుందో తెలియజేయడానికి నిదర్శనం అని మరియు 9 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 5 గురు విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధించారని 100 శాతం విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. అతి తక్కువ ఫీజులతో, ప్రతీ విద్యార్థి మీద ప్రత్యేకమైన దృష్టి పెడుతూ మొదటి సంవత్సరంలోనే అన్ని ప్రైవేట్ పాఠశాలలకు శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పోటీ ఇస్తుందన్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన గెద్దనాపల్లి హైస్కూల్ విద్యార్థులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 30**: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన

బారుకుల జాస్మి తల్లిదండ్రుల ప్రోత్సాహం కరువైన నేపథ్యంలో తన అమ్మమ్మ చీమల రాజమ్మాయి తాతయ్య నాగేశ్వరరావు ప్రోత్సాహంతో 587 మార్కులు సాధించి తన సత్తా చాటింది. ఈ సందర్భంగా జాస్మి మాట్లాడుతూ తన అమ్మమ్మ తాతయ్యల ప్రోత్సాహంతో ఈ ఫలితాలు సాధించాను అని వివరించింది.

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామానికి చెందిన బీసెట్టి అనిత తండ్రి వీరబాబు మరణించడంతో తల్లి రేణుక ప్రోత్సాహంతో ప్రతిరోజు గెద్దెనాపల్లి హైస్కూల్ కు వచ్చి చక్కటి ఫలితాలు సాధించింది. 578 మార్కులు తెచ్చుకుని స్కూలు దిచేస్తాను సాధించింది.

96% ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు డి వెంకటపతి రాజు,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మురళీ శ్రీనివాసరావు అభినందించారు.ఈ ఫలితాల కారణమైన ప్రధానోపాధ్యాయులు వెంకటపతిరాజును ఎంఈఓలు,టి జోసెఫ్,మక్కా చిన్నారావులు అభినందించారు.

